


# కరపత్రం

SINCE 2014

బుధవారం ఏప్రిల్ 1, 2026 సంపుటి : 2 సంచిక : 170 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4



## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,మార్చి31 :** మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.

మిగతాద్ది 2 లో



## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

» తక్షణమే సమస్య పరిష్కరించండి
» కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ

**హైదరాబాద్,మార్చి31 :** హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి.

2లో..



## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

- ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు
- అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు
- మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత

**తిరువనంతపురం,మార్చి31 :** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని,అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు.

02

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు



2లో..

**హైదరాబాద్,మార్చి31** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు.

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

» కేరళ ప్రచారం కోసం 30ననే అసెంబ్లీ వాయిదా
» కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
» మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు



2లో..

**హైదరాబాద్,మార్చి31 :** ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృధా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృధా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు.



2లో..

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

- తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం
- మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

**హైదరాబాద్,మార్చి31 :** పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,మార్చి31 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసవి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు.

02



2లో..

## మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

- నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన

**హైదరాబాద్,మార్చి31 :** తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్




మిగతాది 2లో

### మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

## రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

**హైదరాబాద్,మార్చి31** భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియా , అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది. రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.



## నగరంలో కల్తీ నూనె దందా

- వాడేసిన నూనె ప్యాకెట్లలో నింపి అమ్మకం
- ముఠాను గుర్తించి పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,మార్చి31 :** హైదరాబాద్‌లో కల్తీ వంట నూనె దందా తీవ్ర కలకలం రేపుతోంది. హైటెక్ సిటీలో కల్తీ వంట నూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారం

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఏప్రిల్ 1, 2026

## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి
తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.
వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి
విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నగరంలో కల్తీ నూనె దందా

మొదటిపేజీ తరువాయి
వెలుగులోకి వచ్చింది. హోటళ్లలో వాడిన వంటనూనెను కిలోకు రూ.20కు సేకరిస్తున్న ముఠా... దాన్ని వీధి వ్యాపారులకు రూ.70కు అమ్ముతున్నట్లు బయటపడింది. లాభాల కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ముఠా గుట్టు బయటపడింది. నాచారం ప్రాంతంలో శుద్ధి పేరుతో మళ్లీ ప్యాకెట్లలో నింపుతూ దందా చేస్తున్నట్లు గుర్తించారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన మాదాపూర్ పోలీసులు... కల్తీ నూనె సేకరిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేశారు. మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని రెస్టారెంట్ల నుంచి వాడిన నూనెను సేకరించి.. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఆటోలో వందల లీటర్లు తరలిస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 20 డబ్బాల్లో కల్తీ నూనెను గుర్తించారు. నిందితులు సరైన పత్రాలు చూపించలేక తప్పించుకునే ప్రయత్నం చేశారు. చివరకు వీధి వ్యాపారులకు కల్తీ వంట నూనెను అమ్ముతున్నట్లు పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు.

### అసెంబ్లీలో సమస్యలు
## చర్చకు రాకుండా చేశారు

మొదటిపేజీ తరువాయి
శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేడని అన్నారు. మీకు మా మీద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

### మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా
## రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి
అంతేకాకుండా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను ప్రతిష్టించారు. ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ–మియాపూర్ ప్రధాన రహదారిపై హైడ్రా కీలక చర్యలు తీసుకుంది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు. ఈ ఆక్రమణల వల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అయితే, ఈ కూల్చివేతలు ఆకస్మికంగా కాకుండా, రెండు నెలల ఒముందే నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారమే నిర్వహించినట్లు హైడ్రా వెల్లడించింది. దీనితో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభించింది.ఘటకేసర్ పరిధిలోని అవుషాపూర్‌లో 1440 గజాల విలువైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించింది. ఒక లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమార్కులు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న హైడ్రా బృందం వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ పార్కు స్థలమని బోర్డులు ఏర్పాటు చేసింది.?

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

మొదటిపేజీ తరువాయి
నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 - 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## మార్జిన్ కోసం చికెన్ దుకాణదారుల ఆందోళన

మొదటిపేజీ తరువాయి
ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.
కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

మొదటిపేజీ తరువాయి
సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

మొదటిపేజీ తరువాయి
రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

### – అభినందనలు తెలిపిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా రెండో ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ విజయాలు గ్రామీణాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమని పవన్ అన్నారు. అదేవిధంగా సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శృంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని తెలిపారు. గ్రామ స్థాయిలో పేదరిక నిర్మూలన, జీవనోపాధి మెరుగుదల అంశాల్లో వైఎస్ఆర్ కడప జిల్లా చెమ్ముళ్లపల్లి గ్రామం జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించగా, మౌలిక సదుపాయాల కల్పనలో స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీల్లో ప్రకాశం జిల్లా గుండమల గ్రామ పంచాయతీ మూడో స్థానంలో నిలిచింది. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడో అత్యుత్తమ మండలంగా ఎంపిక కావడం ప్రత్యేకంగా నిలిచింది. గత ఏడాది కూడా పంచాయతీరాజ్ శాఖ వివిధ విభాగాల్లో నాలుగు అవార్డులు గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ విజయాలకు కారణమైన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు అందరికీ పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి తమ కృషిని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను మోపాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## 2నుంచి గ్రామసభల నిర్వహణ

ఏప్రిల్ 2 నుంచి గ్రామ సభలు, వార్డు సభలను కచ్చితంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సభలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలు, పురోగతిపై మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలియజేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రంలో ముదరుతున్న ఎండలు సాయంత్రాలు పలుచోట్ల వర్షాలు

రాష్ట్రంలో ప్రస్తుతం భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. పగలంతా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉక్కపోత, వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. సాయంత్రం ఆకాశం మేఘాలు కమ్ముకొని ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తున్నది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన విడుదల చేసింది.సోమవారం ఎండలు మండిపోయి దాదాపు 30 జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. జగిత్యాల జిల్లా ఆరుట్లలో అత్యధికంగా 41.9 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం, మంచిర్యాల జిల్లా కాసీపేట, నల్లగొండ జిల్లా పెద్దవూర, నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొన్నది. వచ్చే 4 రోజులు ఉష్ణోగ్రతలు ఇలానే ఉంటాయని వివరించింది.

## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు నలుగురు పోలీసులకు గాయాలు

కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట
## 8మంది మహిళా భక్తులు మృత్యువాత

బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం.ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

## తెలంగాణలో ఒక్కసారిగా మారిన వాతావరణం

### పలుచోట్ల వర్షం కురిసే అవకాశం ఉందని సూచన

తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎండలు, వర్షాలతో కూడిన భిన్నమైన వాతావరణం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. హైదరాబాద్ లో వర్షం అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం, బి.ఎన్.రెడ్డి నగర్, మీర్‌పేట్, బాలాపూర్, చంద్రాయణగుట్ట, ఎల్బీనగర్, సరూర్ నగర్, వనస్థలిపురం, హయత్ నగర్, ఉప్పల్,నాగోల్ ఏరియాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.
మార్చి 31న ఉదయం నుంచే కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజాంబాద్, కరీంనగర్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఆకాశం మేఘావృతమై ఉండటంతో పగటిపూట కూడా చీకట్లు అలుముకున్నాయి. రాబోయే 4 రోజుల పాటు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగనుంది. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని చోట్ల వడగళ్ల వాన పడే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండకపోయినా గాలిలో తేమ పెరగనుంది. అయితే ఈ అకాల వర్షాలు అన్నదాతలకు కన్నీరు మిగిలిస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి పంట ఈదురు గాలుల వల్ల నేలపాలయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు చోట్ల మామిడి తోటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్‌తో తల్లి మృతి అనాథలైన ముగ్గురు పిల్లలు

చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలో తీరని విషాదం నెలకొంది. సోమవారం దురదృష్టకర విద్యుత్ ప్రమాదం ఒక నిరుపేద కుటుంబాన్ని రోడ్డున పడేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ ఉదయం సమయంలో ఉతికిన బట్టలు ఆరవేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురయ్యారు. కరెంట్ షాక్ బలంగా తగలడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కళ్లముందే తల్లి ప్రాణాలు విడవడం చూసి ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే, ఈ ఘటనలో అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే.. ఆ ఇంట్లోని ముగ్గురు పిల్లలు ఇప్పుడు అనాథలుగా మారారు. గతంలోనే తండ్రిని కోల్పోయిన ఆ ముగ్గురు పిల్లలకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు, ఇప్పుడు తల్లి కూడా దూరమవడంతో వారి భవిష్యత్తు అంధకారంలో పడింది. అమ్మానాన్న ఇద్దరూ లేని ఆ పిల్లల రోదనలు చూసి గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ప్రమాదంతో కొమ్మెర గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనాథలైన ఆ ముగ్గురు చిన్నారులను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలవాలని గ్రామస్థులు , స్థానిక నేతలు డిమాండ్ చేస్తున్నారు

## స్టడీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి

మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని గ్రీన్ హిల్స్ కాలనీలో రాధా స్టడీహాల్‌ను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఇతర ముఖ్య నేతలతో కలిసి మంత్రి రిబ్బన్ కట్ చేసి ఈ స్టడీహాల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... నగరంలోని రద్దీ ప్రాంతాల్లో విద్యార్థులకు చదువుకోవడానికి ప్రశాంతమైన వాతావరణం అవసరమని, అటువంటి చక్కని వసతులతో ఈ స్టడీహాల్‌ను అందుబాటులోకి తెచ్చిన నిర్వాహకులు రాధా రవి దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.స్టడీహాల్‌లోని వసతులను పరిశీలించిన మంత్రి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఏప్రిల్ 1, 2026

# తీగల వంతెన- మానేరు రివర్ ఫ్రంట్ అక్రమాలపై బండారి వేణు ఆగ్రహం



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మార్చి 31**
కరీంనగర్ కార్పొరేషన్ బడ్జెట్, సర్వసభ్య సమావేశంలో భాగంగా కరీంనగర్ 51 వ డివిజన్ కార్పొరేటర్ బండారు వేణు మాట్లాడుతూ నగరానికి అనుకొని ఉన్న తీగల వంతెన పనుల్లో అక్రమాలు జరిగాయని దాని నిర్వహణను గతంలో పనిచేసిన గుత్తేదారులు గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన రోడ్డు నే పలుమార్లు వేశారని ప్రజాధనాన్ని దుర్వినియోపరిచారని మండిపడ్డారు. ఇదేవిధంగా మానేరు రివర్ ఫ్రంట్ లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, మానేరు వాగులోంచే రాళ్లను తవ్వి అక్కడే వినియోగించారని, మానేరు డ్యాం లో మట్టిని వాడుతూ కోట్ల రూపాయల నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్ళయనేది ప్రజలందరికీ తెలుసు అన్నారు. నగరానికి ఆహ్లాదాన్ని పంచే ఈ రెండిటిలో జరిగిన అక్రమాల బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న వీటి వల్ల ప్రజలకు మేలు జరిగే విధంగా చూడటం నగర పాలక సంస్థ బాధ్యత అని బండారి వేణు అన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా( సురేందర్ రెడ్డి) జెఎస్ఆర్ నియామకం, హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



**కరపత్రం ప్రతినిధి భీమదేవరపల్లి,**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ లో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ బిజెపి నాయకులు, సామాజిక కార్యకర్త జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి( జెఎస్ఆర్) కు కీలక బాధ్యతలు వరించాయి. బిజెపి పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గుర్తిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు తో పాటు బిజెపి అధిష్టానం సురేందర్ రెడ్డి కి మరోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అప్పగించిన రాష్ట్ర, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో పాటు, రాష్ట్రంలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశారు.
హుస్నాబాద్ నియోజకవర్గంలో సంబరాలు:– జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకం కావడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి, వేసవిలో మంచి నీటి సరఫరాతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న జెఎస్ఆర్ కు రాష్ట్ర పదవి రావడం గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు.

# బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
–కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘం ముఖ్య నాయకుల సమావేశం. బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ రెండవ తేదీన భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలంగాణ బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి లోని కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ యొక్క వర్ధంతి కార్యక్రమానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరవుతున్నారు. జిల్లాలోని గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు, బహుజన నాయకులు, సామాజిక సంఘాల నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం జిల్లానాయకులు సంగమేశ్వర్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, కవి రచయిత ఉమ్మన్న గారి కృష్ణ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యాద గౌడ్, జిల్లా నాయకులు ప్రతాప్ గౌడ్, వెంకటేశం గౌడ్, చెన్నాగౌడ్ సత్య గౌడ్, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీ,డిఎలు విడుదల చేయాలి లేకుంటే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం

**– పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పీఆర్సీ, డీఏలను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా కులగణన రెమ్యూనరేషన్ ఇవ్వలేదని, కంటి తూడుపుగా గత సంవత్సర ఎస్ఎస్సీ స్పాట్ వాల్యూయేషన్ డబ్బులు విడుదల చేస్తున్నారని, అలా కాకుండా పూర్తి స్థాయిలో అందజేయాలని లేని పక్షంలో పదో తరగతి స్పాట్ బహిష్కరిస్తామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. నల్లగొండతో పాటు పలు ప్రాంతాలోని పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంగళవారం రాత్రి వరకు పీఆర్సీ, డీఏ, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. కుల గణన చేసిన సర్వే రెమ్యూనరేషన్స్ సహితం ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, నల్లగొండ ఎంఈఓ కత్తుల అరుందతి, పీఆర్టీయూ నల్లగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల భాస్కర్ గౌడ్, బొడ్డు నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చివరి ఘట్టానికి చేరుకున్న జోగిపేట జోగినాధ జాతర ఉత్సవం





**– నేడే భారీగా లంక దహన కార్యక్రమం**
**– అలరించనున్న చిన్నారుల నాట్య ప్రదర్శన**
**– భారీ ఎత్తున తరలి రానున్న భక్తజనం**
**– ఏర్పాట్లలో నిర్వాహకులు లిసౌకర్యాలు, బందోబస్తులో అధికారులు, పోలీసులు**

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
తెలంగాణ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన నాటి ఉమ్మడి మెదక్ జిల్లాలోని అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట గుట్టపై వెలిసిన శ్రీ జోగినాథ స్వామి ఆలయం. ఇక్కడ ప్రతి యేటా ఉగాది పండుగను పురస్కరించుకుని జరిగే జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతాయి. అయితే ఈ ఉత్సవాల్లో రథోత్సవం, అగ్ని గుండాలు, లంక దహనం లాంటి కార్యక్రమాలు ముఖ్యమైన ఘట్టాలుగా నిలుస్తాయి. గత ఐదు రోజులుగా ప్రారంభమైన జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రస్తుతం చివరి ఘట్టానికి చేరుకున్నాయి. బుధవారం జోగినాధ స్వామి జాతరకు వచ్చే భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపడుతుండగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అలాగే ఎలాంటి అబంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉండగా లంక దహనం కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని కమిటీ కోరింది.

అలరించనున్న చిన్నారుల నాట్య ప్రదర్శన:
జాతరలో భాగంగా వివిధ ప్రాంతాలు, మారుమూల గ్రామాల నుంచి జోగిపేటలో జరిగే లంక దహన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు. అయితే వీరందరినీ తనివిందు చేసేందుకు చిన్నారులు నడుము బిగించి నాట్య ప్రదర్శనకు పూనుకున్నారు. నక్షత్ర స్ఫూర్తి డ్యాన్స్ అకాడమీ వారి సౌజన్యంతో చిన్నారి అనుపమ గ్రూప్ వివిధ దేవత మూర్తుల వేషధారణలతో సాంస్కృతిక నాట్య ప్రదర్శన ఇస్తూ అందర్నీ అలరించేందుకు సిద్ధమయ్యారు.

**కనువిందు చేసే లంక దహనం:**
ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ప్రత్యేకంగా ఇతర ప్రాంతాల నుంచి కళాకారులను రప్పించి లంకేశ్వరుని ప్రతిమను తయారు చేయించారు. పది తలలతో ఉండే దశ అవతారంలో ఉన్న లంజేశ్వరుని భారీ ప్రతిమతో పాటు వివిధ ఆతృతుల బాణా సంచాలన కూడా ఏర్పాటు చేశారు. సాంప్రదాయబద్ధంగా వివిధ ఆతృతులతో తయారుచేసిన వాటిని పేల్చుతూ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. చివరిగా దశావతారుడైన రావణాసురుని ప్రతిమను పేల్చడం చాలా అద్భుతంగా ఉంటుంది.

# నర్సాపూర్ నియోజకవర్గంలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి

**– జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్**
**– శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడకంచి సుదర్శన్ గౌడ్**



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మార్చ్ 31**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసినజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్. శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ చేతుల మీదుగా శివంపేట్ తుక్యతాండ సభావాత్ సాలమ్మ 28.000 ఇరవై ఎనిమిది వెయ్యిల రూపాయలు. చిలపిచెడు మండల్ ఫైజాబాద్ గ్రామం విస్లావత్ దాస్లిగారికి 60.000అరవై వెయ్యిల రూపాయలచెక్కులనుపంపిణీ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో నిరుపేద కుటుంబాలకు కొద్దిగా సహాయంగా ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితేఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తామని ఇచ్చినటువంటి వాగ్దానాల్లో కచ్చితంగా నెరవేర్చే ప్రయత్నంలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత కృషి చేస్తున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని తమ స్వార్థ రాజకీయాన్ని అస్తమ ప్రయోగంగా వాడుకొని ఆ నలుగురు అని విధంగానే రాజకీయం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా తమ కుటుంబ పరిపాలనలుగా భావించిఆస్తులను సంపాదించుకున్నారే తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాము అని ఆలోచన ఏనాడు ఆలోచించకుండా వారి యొక్క రాజకీయాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేయడమే కాకుండా ఇష్టానుసారంగా పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం అని వారు తెలియజేశారు నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఎంతో సజావుగా తాగుతున్న పరిపాలన చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని పోనీ ఆరోపణలు చేయడమే నా అని పత్రిక ముఖంగా ప్రశ్నిస్తున్నామని వారు తెలియజేశారు 10 సంవత్సరాలలో మీరు చేయలేని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలలో ఎంత అభివృద్ధి చేయడమే కాకుండా మునుముందు రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసే దిశలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బి.ఆర్.ఎస్ 10 సంవత్సరాలు చేసిన అప్పుల వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయలేకపోతుందని అప్పులు కూడా వారి స్వార్థ పర రాజకీయానికే వాడుకున్నారే తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ఉద్దేశంతోనే అప్పులు చేయకుండా బినామీల పేర్లతో ఆస్తులు సంపాదించుకున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వమని వారు ఆరోపించారుఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాచునూరి శ్రీశైలం యాదవ్. రాధాకృష్ణ. కొండి దుర్గేష్. దడిగ నరేష్. సుధీర్ గౌడ్. శ్రీనివాస్ రెడ్డి. సర్పంచ్ కిషన్ నాయక్.శివాజీ. రాజు తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న పంటకు మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి -- మందల రవీందర్ రెడ్డి



**కరపత్రం ప్రతినిధి భూపాలపల్లి మార్చి 31**
భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది వ్యవసాయ పరిస్థితులు రైతులకు తీవ్ర ఇబ్బందులను కలిగించాయని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మందల రవీందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పత్తి పంటపై చీడపురుగులు, వివిధ రకాల తెగుళ్ల విస్తృతంగా ప్రభావం చూపడంతో రైతులు భారీ నష్టాలను చవిచూశారని ఆయన తెలిపారు. పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు గత్యంతరం లేక మొక్కజొన్న పంట వైపు మళ్లాల్సి వచ్చిన పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.
ఇప్పటికే మొక్కజొన్న పంట కోత దశకు చేరుకుని, అనేక మంది రైతులు తమ పంటను కల్లాలలో నిల్వ ఉంచుకున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.2400 కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ, రైతులు ఆ ధరకు పంటను విక్రయించే పరిస్థితి ఇంకా ఏర్పడలేదని విమర్శించారు. సరైన కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల మధ్యవర్తులు తక్కువ ధరలకు పంట కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల రైతులు మరింత నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
ఇక అకాల వర్షాలు ఎప్పుడు పడతాయో అనే భయం ఒకవైపు, అడవి జంతువుల దాడుల వల్ల పంటకు నష్టం కలిగే ప్రమాదం మరోవైపు రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయని తెలిపారు. కష్టపడి పండించిన పంటను సరైన ధరకు అమ్ముకోలేకపోతే రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని హెచ్చరించారు.
ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాల వారీగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రకటించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా తక్షణ చర్యలు తీసుకోకపోతే, రైతులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టే పరిస్థితి ఏర్పడవచ్చని హెచ్చరించారు.
రైతుల కష్టానికి తగిన ఫలితం అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని, వ్యవసాయ రంగాన్ని రక్షించే దిశగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని మందల రవీందర్ రెడ్డి కోరారు.

# చంద్రబాబు పట్టుదలతోనే తుంగభద్ర గేట్ల అమరిక

**– తుప్పుపట్టిన వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు**
**– కొత్త గేట్లపై మంత్రి పయ్యావుల వెల్లడి**

తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేత్తో ముట్టుకుంటే విరిగిపోతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు. రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చుతున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు. అనంతపురం జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడానికి అనునిత్యం పని చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన గో ఆల్ అవుట్ స్ఫూర్తితోనే గేట్లను అమర్చగలిగామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. తుంగభద్ర రిజర్వాయర్ చరిత్రలో ఇది అద్భుత ఘట్టమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పాత తుప్పుపట్టిన గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చడం అనేది కాస్త కష్ట సాధ్యమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విపక్షం విషపక్షంలా మారిందని.. రాయలసీమ పట్ల చిత్తశుద్ధితో టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు 20 నెలల్లో 8 వేల కోట్ల రూపాయలు రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశామని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. తుంగభద్ర డ్యామ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గేట్లను మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు మంత్రి ఫోన్ చేశారు. డ్యాం సైట్ నుంచే కొత్త గేట్లు అమర్చేందుకు జరుగుతున్న పనులను సీఎంకు ఆర్థిక మంత్రి
వివరించారు. గేట్ల బిగింపు పక్రియ పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని మంత్రి పయ్యావులను సీఎం అడిగారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఏప్రిల్ 1, 2026

# ఇల్లందకుంట తాగునీటి రిజర్వాయర్ పర్యాటక కేంద్రం దుస్థితి

- ముళ్ల పొదల మధ్య నశిస్తున్న అభివృద్ధి -- కోట్ల రూపాయల ప్రజా ధనం వృథా?
- పట్టించుకోని అధికార యంత్రాంగంపై ప్రజల ఆగ్రహం ఉప్పొంగుతోంది

**ఇల్లందకుంట, మార్చి 31 కరపత్రం ప్రతినిధి**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తాగునీటి రిజర్వాయర్. దానికి ఆనుకుని అభివృద్ధి చేసిన పర్యాటక కేంద్రం నేడు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై దయనీయ స్థితికి చేరుకుంది. ప్రజల వినోదం, విశ్రాంతి కోసం రూపొందించిన ఈ ప్రదేశం ప్రస్తుతం ముళ్ల పొదలతో కప్పుకుపోయి అడవి వాతావరణాన్ని తలపిస్తోంది.
సుమారు ఎనిమిదేళ్ల క్రితం నిర్మించిన ఈ రిజర్వాయర్‌ను కేవలం తాగునీటి అవసరాలకే కాకుండా పర్యాటక ఆకర్షణగా మార్చాలనే ఉద్దేశంతో పార్కులు, నడక మార్గాలు, కూర్చునే సదుపాయాలు, హరిత వాతావరణం కల్పించారు. ముఖ్యంగా సమీపంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కారణంగా ఈ ప్రాంతం భక్తులతో, సందర్శకులతో కిటకిటలాడుతుందని భావించారు. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది.
పార్కులు పాడైపోయాయి...
నడక మార్గాలు ముళ్ల పొదలతో మూసుకుపోయాయి...
కూర్చునే బెంచీలు విరిగిపోయాయి...
చెత్త పేరుకుపోయి అసహ్యకర దృశ్యాలు కనిపిస్తున్నాయి...
ఈ దృశ్యాలు చూస్తే ఒకప్పుడు అభివృద్ధి చేసిన పర్యాటక కేంద్రం అని ఎవరూ నమ్మలేని పరిస్థితి నెలకొంది. స్థానికులు, యువత, వృద్ధులు, కుటుంబాలతో వచ్చి గడిపే ప్రదేశం ఇప్పుడు పూర్తిగా నిర్జనంగా మారింది.
ప్రత్యేకించి సాయంత్రం వేళల్లో సందర్శకులు రావడానికి అనుకూలంగా ఉన్న ఈ ప్రదేశం ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. ముళ్ల పొదలు పెరగడం వల్ల పాములు, కీటకాలు సంచరించే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు. సరైన లైటింగ్ లేకపోవడం, భద్రతా ఏర్పాట్లు లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తున్నాయి.
స్థానికుల ఆవేదన ప్రకారం, "ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన ప్రాజెక్టు ఇలా నిర్లక్ష్యానికి గురవడం బాధాకరం. అధికారులు కేవలం నిర్మాణంతోనే తమ బాధ్యత ముగిసినట్లు భావిస్తున్నారా? నిర్వహణ బాధ్యత ఎవరిది?" అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.
ఇంకా కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు చేరి




దుర్వాసన వ్యాపిస్తున్నదని, శుభ్రత లేకపోవడం వల్ల ప్రజలు దగ్గరికి వెళ్లడానికి కూడా ఇష్టపడటం లేదని తెలిపారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసిన ప్రదేశం ఇలా చెత్తకుప్పగా మారడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని




విమర్శిస్తున్నారు.
ఈ రిజర్వాయర్ పరిసరాలు సరైన రీతిలో అభివృద్ధి చేస్తే గ్రామానికి ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయని, చిన్న వ్యాపారాలు, పర్యాటక కార్యకలాపాలు అభివృద్ధి చెందుతాయని స్థానికులు సూచిస్తున్నారు. కానీ నిర్లక్ష్యం వల్ల ఆ అవకాశాలు పూర్తిగా కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ప్రధాన డిమాండ్లు:**
వెంటనే ముళ్ల పొదలను తొలగించాలి
పార్కులను పునరుద్ధరించాలి
నడక మార్గాలను శుభ్రపరచాలి
చెత్త తొలగించి పరిశుభ్రత కల్పించాలి
విద్యుత్ దీపాలు, భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలి
పర్యాటక కేంద్రంగా మళ్లీ అభివృద్ధి చేయాలి
ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన అభివృద్ధి పనులు ఇలా పాడైపోవడం ఆపాలని, బాధ్యత వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
ఇల్లందకుంట రిజర్వాయర్ పర్యాటక కేంద్రం మళ్లీ తన పూర్వ వైభవాన్ని సాధించాలంటే వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టడం అత్యవసరం. లేదంటే కోట్ల రూపాయల ప్రజా ధనం పూర్తిగా వృథా అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
4

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి

## -- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, మార్చి 31:**
రాష్ట్రంలో జర్నలిస్టుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని ఘాటుగా డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు కీలక చట్టాలను తీసుకువస్తున్న ప్రభుత్వం, ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు కోరుతున్న రక్షణ చట్టాన్ని పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తూ ప్రభుత్వ పనితీరును ప్రజలకు తెలియజేస్తున్నారని, అవినీతి, అక్రమాలను వెలికి తీసే బాధ్యతను నిర్వర్తిస్తున్నారని



తెలిపారు. అలాంటి వృత్తిలో ఉన్నవారికి కనీస భద్రత లేకపోవడం చాలా ఆందోళనకరమని అన్నారు. తల్లిదండ్రుల రక్షణ, న్యాయవాదుల రక్షణ వంటి చట్టాలు తీసుకురావడం అభినందనీయమే అయినప్పటికీ, జర్నలిస్టుల రక్షణను విస్మరించడం అన్యాయమని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదని, అదే విధంగా తెలంగాణలో కూడా ప్రభుత్వం చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఆయన కోరారు. ఇప్పటికే ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర రాష్ట్రాలు జర్నలిస్టుల రక్షణ చట్టాలను అమలు చేస్తున్నాయని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాలు కూడా ఈ దిశగా చర్యలు చేపడుతున్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు పెరుగుతున్నాయని, క్షేత్రస్థాయిలో పని చేసే రిపోర్టర్లు తీవ్రమైన ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. నిజాన్ని వెలుగులోకి తీసుకురావడమే వారి బాధ్యతగా భావిస్తున్న జర్నలిస్టులు ప్రాణభయంతో పనిచేయాల్సి వస్తోందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించినప్పటికీ, వారికి తగిన గౌరవం, ప్రోత్సాహం అందలేదని విమర్శించారు. గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్నదని ఆరోపించారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వలేదని, ఒక్క రూపాయి కేటాయింపులు కూడా చేయలేదని ఆయన మండిపడ్డారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ సదుపాయం, ఆరోగ్య కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు అందించడం లేదని, పత్రికలకు రెండేళ్లుగా ప్రకటనల బిల్లులు పెండింగ్‌లో ఉంచడం మీడియా రంగాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తోందని అన్నారు. జర్నలిస్టులు మరియు వారి కుటుంబాల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వం పట్ల ప్రజల నమ్మకాన్ని కూడా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. జర్నలిస్టుల సమస్యలపై ఇతర సంఘాలు కూడా మౌనం పాటించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రక్షణ చట్టంతో పాటు సంక్షేమ పథకాలను కూడా ప్రవేశపెట్టాలని మామిడి సోమయ్య స్పష్టంగా డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# శివ పార్వతుల కళ్యాణోత్సవంలో మంత్రి





**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గం జోగిపేటలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీ జోగినాథ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన శ్రీ శివ పార్వతుల కళ్యాణోత్సవం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని కనులారా తిలకించి దర్శించుకున్నారు.

# వేల్పుగొండలో పల్లె ప్రకృతి వనం లో టేకు చెట్లు నరికివేత

-పట్టించుకోని ఉన్నత అధికారులు



**కరపత్రం ప్రతినిధి అందోలు**
అందోలు నియోజకవర్గం టేక్మాల్ మండలం వెలుపుగొండ గ్రామంలో ప్రభుత్వ పల్లె ప్రకృతి వనంలో పల్లె ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉండాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. గ్రామాల్లో 10 గుంటల నుంచి ఎకరం వరకు ప్రభుత్వ స్థలాన్ని సేకరించి భారీ సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు ఉదయపు నడక కోసం వాకింగ్ ట్రాక్కు ఏర్పాటు చేసింది. ప్రారంభంలో నిర్వహణ బాధ్యతను ఉపాధి కూలీలకు అప్పగించగా.. వారు ఆయా వనాల్లో కలుపు తీయడం, నీరు పట్టడం వంటి పనులు చేసేవారు. కొన్ని రోజుల తర్వాత ఆ బాధ్యతను గ్రామపంచాయతీలకు అప్పగించారు. దీంతో సిబ్బందికి అదనపు పనులు కావడంతో



పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం అధ్వానంగా తయారయ్యాయి. పలు ప్రకృతి వనాల్లో కలుపు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. ఇదే అదునుగా భావించిన కొంత మంది వ్యక్తులు సుమారుగా 7 చెట్లకు పైగా నరికి వేశారు. రెండు రోజులు అయినా పాలకవర్గం ఏం సంబంధం లేనట్టుగా వివరిస్తున్న తీరు చర్చనియాశం. ప్రభుత్వ పల్లె ప్రకృతి వనంలో చెట్ల నరికి వేత్త పై ఎంపీడీఓకు చేరవాణి ద్వారా వివరణ కోరగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని అన్నారు. మరి చట్ట పరమైన న చర్యలు తీసుకుంటారా లేదా అనేది చూడాల్సిందే.


# మంత్రి పొన్నంను కలిసిన వొడితల ప్రణవ్ -- నూతన బస్ సర్వీసుల కోసం విజ్ఞప్తి

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మార్చి 31**
హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల రవాణా అవసరాలను తీర్చేందుకు కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ & రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ హుజూరాబాద్ పరిధిలోని గ్రామాలు, పట్టణాలు ఇంకా సరైన రవాణా సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రతిరోజూ ప్రయాణాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొత్త బస్ సర్వీసులు ప్రారంభిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.



**ఇప్పటికే ప్రారంభమైన బస్ సర్వీసులు:**
బేతిగల్ -- కరీంనగర్
మర్రిపల్లిగూడెం -- హైదరాబాద్
జమ్మికుంట -- హైదరాబాద్ (డైరెక్ట్)
ఈ సర్వీసులు ప్రజల నుండి మంచి స్పందన పొందుతున్నాయని ప్రణవ్ పేర్కొన్నారు. అదే విధంగా ఇంకా పలు గ్రామాలకు కనెక్టివిటీ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.
అదనంగా, హుజూరాబాద్ డిపో పరిధిలోని బస్ స్టేషన్లలో తాగునీరు, కూర్చునే సౌకర్యాలు, శుభ్రత, లైటింగ్ వంటి మౌలిక వసతులు మెరుగుపరచాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
ఈ అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే కొత్త బస్ సర్వీసులకు ఆమోదం తెలుపుతామని హామీ ఇచ్చారు. అలాగే డిపో అభివృద్ధి అంశాలను కూడా ప్రాధాన్యంతో పరిశీలిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్, గూడూరి స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు శాలువాలతో సత్కరించి ఘన సన్మానం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మార్చి 31**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పరిశుద్ధ కార్మికులుగా దీర్ఘకాలంగా విధులు నిర్వర్తించి ఇటీవల పదవీ విరమణ పొందిన నలుగురు పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారికి శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పట్టణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో పారిశుధ్య కార్మికుల సేవలు అపారమని కొనియాడారు. ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేసే వారు నిజమైన సేవాభావం కలిగినవారని పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ద్వారా అనేక వ్యాధులను



నివారించడంలో వారు కీలక పాత్ర పోషించారని అన్నారు.
పదవీ విరమణ అంటే సేవల ముగింపు కాదని, వారి అనుభవం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి, పాలనకు వారి సూచనలు, సలహాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఎప్పుడైనా తమకు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు.
కార్మికులకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ, సీపీఎస్ వంటి పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు కృషి చేశామని, భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే స్పందిస్తామని హామీ ఇచ్చారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం పట్ల మున్సిపాలిటీ కట్టుబడి ఉందని



స్పష్టం చేశారు.
సన్మానితులు కూడా ఈ సందర్భంగా మాట్లాడి, తమ సేవలను గుర్తించి గౌరవించినందుకు మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు లభించిన ఈ గౌరవం జీవితాంతం గుర్తుండిపోతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచర్ల రాజు, కొలుగోరి సురేష్, తూర్పాటి చందన శంకర్, పొనగంటి విష్ణు, మైస శిరీష రవి, మంద రాజేష్, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

## ఇక శాశ్వత రాజధానిగా అమరావతి

రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు.